# స్వామి వివేకానంద 164 వ జయంతి ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు..

**- పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జీ రవి కుమార్ యాదవ్..**

గాయత్రి వార్తలు

స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహనికి హఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్



వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మనకు ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు, మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు,ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు, దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్ సేనాధిపతి,కోటేశ్వరరావు ,మనోహర్, శ్రీధర్ గౌడ్, విష్ణు ,సత్యనారాయణ రాజు,రవి గౌడ్, రమణయ్య సురేష్, శ్రీనివాస్ యాదవ్ ,, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, వర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి , విజయేందర్ , పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్ , పవన్, బాబు ముదిరాజ్ , రాము , మహేందర్ యాదవ్ ,ప్రసాద్, రాము యాదవ్ , నగేష్, రెడ్డమ్మ, సాయి,శ్రీనివాస్, నవీన్, రాజు , శ్రీను నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల యువత క్రీడాల్లో రాణించాలి

**- తిమ్మాపూర్ లో వాలీబాల్, చెస్ పోటీ లను ప్రారంభించిన ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి**

గాయత్రి వార్తలు

జగదేవపూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించారు అందులో భాగంగా ఈ రోజు వాలీబాల్, చెస్ పోటీలను ప్రారంభించిన ముఖ్య అతిథిగా జగదేవపూర్ ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి హాజరై వాలీబాల్, చెస్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత క్రీడాల్లో రాణించాలి. క్రీడలు మానసిక ఒత్తిడి ని దూరం చేస్తాయని అన్నారు క్రీడలవల్ల యువత కు ఫిట్నెస్ పెరుగుతుంది అన్నారు సెల్ ఫోన్ అందుబాటులో కీ వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో యువత ఆటలను మరచిపోయారు. ప్రతి రోజు గ్రామాల్లో ఉన్నా యువత కచ్చితంగా కొంత సమయం కేటాయించి ఆటలు ఆడాలని సూచించారు ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా వాలీబాల్, క్రికెట్, చెస్ మరియు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాము ఈ పోటీలలో తిమ్మాపూర్ గ్రామ యువత అందరు పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పోసాన్ పల్లి రాజు ఎంపీఓ ఖాజా మేహినొద్దీన్ ఉప సర్పంచ్ అక్కరాజు నాగరాజు, గ్రామ కార్యదర్శి విక్రమ్ వార్డు మెంబెర్స్ వడ్లకొండ భార్గవి, మహేష్, కొంతం,రాంచంద్రం తుప్పతి ప్రశాంత్,కిష్టయ్య, వీరబత్తిని కుమార్, శ్రీశైలం నిర్వహణ కమిటీ సభ్యులు కృష్ణంరాజు స్వామి మురళి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

1....

# గ్రామాలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

**బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దాచారం కనకయ్య**

గాయత్రి వార్తలు

గ్రామాలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు.



సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే ఊరుకోం అని మరో తెలంగాణ ఉద్యమం తప్పదని పేర్కొన్నారు. జిల్లాల కుదింపు నిర్ణయం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తక్షణమే మేనక్కి తీసుకోవాలన్నారు. చిన్న రాష్ట్రాలు, చిన్న జిల్లాలతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేయడం అన్యాయమన్నారు. కేసీఆర్, హరీశ్రవులపై కక్షపూరితంగానే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని వెల్లడించారు. రాజకీయ కక్షతో ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టడం సరికాదన్నారు. ప్రజలతో సంప్రదింపుల లేకుండా నిర్ణయాలు తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. షాప్ లో లేని యూరియా యాప్ ఎక్కడ నుంచి వస్తుంది అని చెప్పారు. రైతులను మోసం చేయడానికే తప్ప వేరే ఏమీ లేదన్నారు.ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేశారు. మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదు. ఆరు గ్యారెంటీలు అటకెక్కాయన్నారు. ప్రతీ మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి మోసం చేశారని చేయూత కింద వృద్ధులకు 4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి, ఓట్లు వేయించుకొని ఇప్పుడు ముఖం చాటేశారు. కేసీఆర్ రైతుబంధును పండగలా ఇస్తే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం దాన్ని దండగలా మార్చింది. రెండు సీజన్ల రైతుబంధు ఎగ్గొట్టి రైతులను అప్పుల ఊబిలోకి నెట్టారు. నాడు దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ పల్లెలు, నేడు కాంగ్రెస్ పాలనలో వెలవెలబోతున్నాయి. జాతీయ స్థాయి అవార్డుల్లో సగానికి పైగా తెలంగాణకే వచ్చేవి. కానీ ఇప్పుడు కనీస నిర్వహణ లేక గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయి అన్నారు. వచ్చే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# అనంతరావు పల్లిలో ముగ్గుల పోటీలు ....

**- ముగ్గుల పోటిలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం.**
**- మెదటి బహుమతి వడ్డెపల్లి రాజేశ్వారి.**
**- రెండవ బహుమతి దాసరి పవిత్ర.**
**- మూడవ బహుమతి బైరం సంగీత,పైడి కళ్యాణి.**

గాయత్రి వార్తలు

ధనాక్రాస్ సైన్స్ స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో అనంతరావు పల్లిలో సోమవారం నాడు సర్పంచ్ దావనమైన సులోచన మల్లేశం ,వార్డు మెంబర్స్ సహకారంతో ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ధనాక్రస్ సైన్స్ స్ లిమిటెడ్ అధినేత శ్రీనువాస్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గుల



ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు అద్దం పట్టెలా ముగ్గుల రూపంలో అనంతరావు పల్లి మహిళలు చూపించడం అభినందనియమన్నారు. సర్పంచ్ దావనమైన సులోచన మల్లేశం యాదవ్ మాట్లాడుతూ మన గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించడానికి ముందుకొచ్చి మహిళల నైపుణ్యాన్ని బట్టి బహుమతులు ఇచ్చి మా గ్రామ మహిళలను గౌరవించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముగ్గుల పోటీలిలో గెలుపొందిన వారికి ధనాక్రాస్ సైన్స్ స్ లిమిటెడ్ సహకారంతో బహుమతులు ప్రధానం చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఇటువంటి పొగ్రాములు భవిష్యత్తులో కుడా నిర్వహించడానికి మీ అందరి సహకారలుండాలని గ్రామస్తులనకు పేరు,పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి,ఉప సర్పంచ్ బైరం రమేష్,వార్డు మెంబర్స్ దార మల్లేశం,దాసరి లక్ష్మీ,మంకిడి ప్రభాకర్,,దాసరి లలిత,దాసరి యాదగిరి,మాదుగారి రమాకాంత్, దావనమైన కుమార్ గ్రామ మాజి సర్పంచ్ దావుగారి యాదం,లక్ష్మణ్ రావు,దావుగారి కిషన్,దావనమైన సంతోష్,దొడ్ల స్వామి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పి.జనార్దన్ రెడ్డి జయంతి

గాయత్రి వార్తలు



శేరిలింగంపల్లి డివిజన్, పాపిరెడ్డి నగర్, మాజీ మంత్రి. మాజీ సీఎల్ పీ. లీడర్, ఎమ్ఎల్ఏ. శ్రీ పి. జనార్దన్ రెడ్డి జయంతి సందర్భంగ పాపిరెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు. బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో పాపిరెడ్డి నగర్ లోని శ్రీ పి. జనార్దన్ రెడ్డి విగ్రహం వద్ద ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ, ఎంతో మందికి ఇళ్ల స్థలాలు, ఉద్యోగాలు కల్పించిన మహా నేత పీజేర్ అని పేద ప్రజల ఆశా జ్యోతి అని అన్నా అంటే నేను ఉన్నాననే నాయకులు శ్రీ పీజేర్ అనీ కొనియాడారు. అలాంటి నాయకులు చాలా అరుదని వారి ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్. అనీల్ కుమార్ యాదవ్,కే. లింగారెడ్డి, ఎమ్. రమేష్ , ఎస్పి. రెడ్డి, సీహెచ్. వేణుగోపాల్ రెడ్డి, బీవీ. రమణ, టీ. నరసింహ, శ్రీనివాస్, రమణయ్య, సామ్యూలు కార్తీక్, శ్రీకాంత్, రాజు శెట్టి తదితరులు పాల్గోని జయంతిని విజయవంతం చేసారు.

# నిమ్మలరామకృష్ణగౌడ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు..

గాయత్రి వార్తలు



హాఫిజ్ పేట్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదినము ను పురస్కరించుకొని హాఫీజ్ పేట్ పారిశుధ్య కార్మికులకి చీరల పంపిణీ, సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం లను నిర్వహించారు. అనంతరం నిమ్మల అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్ ల అద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీ లో గెలిచిన విజేతలకి మొదటి బహుమతి గా మిక్సర్ గ్రైండర్ ను పుష్ప, రెండవ బహుమతి గా ప్రేజర్ కుక్కర్ ను సురేఖ, మూడవ బహుమతి మినీ ప్రేజర్ కుక్కర్ ను వాణి లకి అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న చిన్నారుల కి టిఫిన్ బాక్స్ లను బహుమతులు గా అందించారు. అనంతరం నిమ్మల రామకృష్ణగౌడ్ చే కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి మిత్రులు, శ్రేయోభిలాషులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వేణు గోపాల్ పటేల్, అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్, మేరాజ్, రాజు, నదీం, విఠల్, విజయ్, సోమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా మృత్యుమాంజా

గాయత్రి వార్తలు

**సంకురాతిరొస్తుందంటే పిల్లలకెంత సంబురం**



రంగులపేపరుకు
నలువైపులా పోటుబెట్టి
చీపురుపుల్లనో
వెదురుబద్దనోవిల్లులా
వొంచి వొడుపుగా బిగించి
మెత్తటి మెతుకులు చిదిమో
మైదానో, తుమ్మ బంకనో
తోకంటించి సన్నదారమో..
మొద్దుదారమో.. కట్టి
మైదానాల్లో ఎగరేసిన
ఆ...చిన్నప్పటి పతంగి ఎంతహృద్యం.రసాయనాలు గాజుపెంకులు రంగరించిన యమపాశంలా మాంజా కృత్రిమతను దెబ్బతీసి కుత్తుకలు కోసేస్తుంటే బతుకు చెల్లిన బాల్యాలెన్నో..దేశీపతంగి దారంతెంపి విదేశీ పతంగి ఎగిరేహొూరులోరాపిడి సలిపి రాలే పతంగులు తెంపిన కన్నపేగులెన్నో..ఉబికిన కన్నీరెంతో...కాసుల వేటో...దాయాదుల కుట్రో...బోర్డరు దాటొచ్చిన మాంజా అంగడి దాటి అవనిలకేగిబోసినవ్వులను చిదిమేస్తుంటే..నుదుటి కుంకుమలు లాగేస్తుంటే మంజా మజాలో పండుగ జోరులో రాలిన ప్రాణాల్ తిరిగొస్తాయా...?? రోధన బరువును దింపేస్తాయా...చైనా మాంజాల మూలంగా అకారణంగా అసువులు బాసిన అభాగ్యుల స్మరణలో
- చైనా మంజాలను నిషేదించాలని కోరుతూ..
--కొండూరి. కోటిబాబు హైకోర్టు అడ్వకేట్.

# వివేకానంద స్ఫూర్తిని కొనసాగిద్దాం- ఎర్ర యాకన్న

గాయత్రి వార్తలు



స్వామి వివేకానంద ను యువత స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. సోమవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ ప్రధాన రహదారిపై ఉన్న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద శాంతి స్వరూపానికి నిదర్శనమని ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రామారావు, మనీ, తదితరులు పాల్గొన్నారు.

